నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 12 సంచిక: 105 | బుధవారం, 11 సెప్టెంబర్ 2024 | పేజీలు - 6 | వెల : 3/-




# చరిత్ర సృష్టించబోతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు



వాస్తవ తెలంగాణ న్యూస్ : త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ కాంతులతో వెలుగిపోనుంది. ఫలితంగా.. రాష్ట్రంలోనే పూర్తిస్థాయి తొలి సోలరైజ్డ్ విలేజ్గా కొండారెడ్డిపల్లి రికార్డు క్రియేట్ చేయనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది. రాష్ట్రంలోనే తొలి గ్రామంగా రికార్డ్ నెలకొల్పేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అధికారులు సర్వే కూడా చేపట్టారు.కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించారు. రాష్ట్రంలో మోడల్ సోలార్ విలేజ్గా కొండారెడ్డిపల్లిని మార్చే ప్రక్రియను సంబంధిత అధికారులు ప్రారంభించారు.టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం (సెప్టెంబర్ 10న) రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు.టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఎండీ ముషారఫ్ ఫరూఖీతోపాటు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులంతా.. మంగళవారం (సెప్టెంబర్ 10న) రోజున కొండారెడ్డిపల్లిలో పర్యటించారు. కొండారెడ్డిపల్లిలో సుమారు 499 గృహ వినియోగదారులు, 66 కమర్షియల్ కస్టమర్లతో పాటు 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తంగా 1451 విద్యుత్ వినియోగదారులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. కొండారెడ్డిపల్లిలో సుమారు 499 గృహ వినియోగదారులు, 66 కమర్షియల్ కస్టమర్లతో పాటు 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తంగా 1451 విద్యుత్ వినియోగదారులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.గ్రామస్తులు, రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి.. ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు వివరించారు. గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి.. డీపీఆర్ తయారీ మొదలుపెట్టారు. గ్రామస్తులు, రైతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి.. ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు వివరించారు. గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి.. డీపీఆర్ తయారీ మొదలుపెట్టారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ కాంతులతో వెలుగిపోనుంది. ఫలితంగా.. రాష్ట్రంలోనే పూర్తిస్థాయి తొలి సోలరైజ్డ్ విలేజ్గా కొండారెడ్డిపల్లి రికార్డు క్రియేట్ చేయనుంది.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ కాంతులతో వెలుగిపోనుంది. ఫలితంగా.. రాష్ట్రంలోనే పూర్తిస్థాయి తొలి సోలరైజ్డ్ విలేజ్గా కొండారెడ్డిపల్లి రికార్డు క్రియేట్ చేయనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది.

# 3 నెలలపాటు డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ..



అమరావతి, సెప్టెంబర్ 10: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఇప్పటికే కూటమి సర్కార్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టెట్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. వచ్చే నెల 3 నుంచి 20వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. టెట్ ప్రక్రియ ముగిశాక వెంటనే డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గిరిజన అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని 6 ఐటీడీఏల్లో, గిరిజనేతరుల ప్రాంతాల్లో రెండు లేదా మూడు సెంటర్లు ఏర్పాటు చేయనుంది. ఒక్కో కేంద్రంలో 150 మందికి శిక్షణ ఇస్తారు. మూడు నెలలపాటు సాగే ఈ శిక్షణకు ఒక్కో అభ్యర్థికి రూ.25 వేల వరకు ఖర్చు చేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.టీజీసీపీజీఈటీ-2024 మొదటిదశలో 21,505 మందికి సీట్ల కేటాయింపు తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సెప్టెంబర్ 8న మొదటి దశ సీట్లు కేటాయించినట్లు రాష్ట్రస్థాయి కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీసీపీజీఈటీ)- 2024 కన్వీనర్ పాండురంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 5,811 మంది విద్యార్థులు, 15,694 విద్యార్థినులకు సీట్లు ఇచ్చారు. అంటే మొత్తం 21,505 మందికి ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం, ఎంఎల్ఐఎస్సీ తదితర కోర్సుల్లో సీట్ల కేటాయింపు పూర్తయింది. తొలి విడతలో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు ఆన్లైన్లో రుసుములు చెల్లించి.. సెప్టెంబర్ 13వ తేదీలోగా సీట్లు పొందిన కాలేజీల్లో చేరాలని కన్వీనర్ పాండురంగా రెడ్డి సూచించారు. ప్రవేశాల సమయంలో సంబంధిత కాలేజీలకు టీసీని మాత్రమే అందజేయాలని, ఇతర ధ్రువీకరణపత్రాలను పరిశీలన కోసం మాత్రమే సంబంధిత ప్రిన్సిపాల్లకు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.

# నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ జనరల్ బోర్డు ఏర్పాటు.



కొత్తగా ఏర్పడిన అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ మొదటి జనరల్ బోర్డ్ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సెప్టెంబరు 10 మంగళవారం ఢిల్లీలో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పడిన తర్వాత జనరల్ బోర్డ్ మొదటి సమావేశం ఇది. ఈ సమావేశానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. అయితే ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులకు ప్రధాని మోదీ పలు సూచనలు చేస్తూ కనిపించారు.రీసెర్చ్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ -2023 చట్టం ప్రకారం రీసెర్చ్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించారు. దేశంలో పరిశోధన, అభివృద్ధి చేయడం, ప్రోత్సహించడం దీని లక్ష్యం. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు, ఆర్అండ్‌బి ప్రయోగశాలలలో పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించడం కూడా దీని లక్ష్యం.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిఫార్సుల ప్రకారం, దేశంలో శాస్త్రీయ పరిశోధన ఉన్నత-స్థాయి వ్యూహాత్మక దిశను అందించడానికి ఏఎన్ఆర్ఎఫ్ ఒక అపెక్స్ బాడీగా పని చేస్తుంది. దీని స్థాపనతో 2008లో పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించిన సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ లో చేర్చారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ విభాగాలు, పరిశోధనా సంస్థల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. అలాగే శాస్త్రీయ, లైన్ మంత్రిత్వ శాఖలు అలాగే పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వాల నుండి భాగస్వామ్యం, సహకారం కోసం ఇంటర్ఫేస్ వ్యవస్థను సృష్టిస్తుంది.

# ప్రసార భారతిలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం




న్యూఢిల్లీలోని ప్రసార భారతి.. ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. దూరదర్శన్ కేంద్రంలోని దూరదర్శన్ వార్తా విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. మొత్తం 70 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు.పోస్టును బట్టి రేడియో/ టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రికల్/ ఐటీ/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ స్పెషలైజేషన్లో డిప్లొమా/ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో కనీసం రెండేళ్లపాటు పని అనుభవం ఉండాలి. ఆకాశవాణి, దూరదర్శన్లో అప్రెంటిస్ చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. వయోపరిమితి 35 ఏళ్లకు మించకుండా ఉండాలి.రాత పరీక్ష, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్ వెలువడిన 15 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ నోటిఫికేషన్ ఆగస్టు 29, 2024న విడుదలైంది. ఎంపికైన వారు ఢిల్లీలోని దూరదర్శన్ కేంద్రంలోని దూరదర్శన్ వార్తా విభాగంలో పని చేయవల్సి ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.40,000 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు అధికారిక నోటిఫికేషన్లో చెక్ చేసుకోవచ్చు. కాగా ప్రసార భారతిలో ఉద్యోగాలకు యువతలో యమ క్రేజీ ఉంది. ఎప్పుడు నోటిఫికేషన్ వెలువడిన భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తుంటాయి.

# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్

వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి పంపవలసిన నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయమందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు.భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు.వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆన్లైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా ధృక్పథంతో రూ.16,500 కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహ అవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతాపూర్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ ):రామాంతపూర్ డివిజన్ ధోబీ ఘాట్ రజక సంఘం వారు చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలని ఎమ్మేల్యే ని కొరగా తక్షణమే స్పందించి విగ్రహం ఎర్పాటు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మేల్యే లక్ష్మా రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గంధం జొత్స్న నాగేశ్వరావు,బాబు యాదవ్ ,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సూరం శంకర్ ,చాంద్ పాషా ,జహంగీర్ ,బోసాని పవన్ ,శంకర్ , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,మద్దురి శ్రీనివాస్ , మనీష్ ,ఆలే రమేష్ ,రామచంద్రా చారీ,సాలార్ , మహేందర్,సాగర్ ,కుర్న లక్ష్మి ,మంజుల ,లక్ష్మి ,మారుతీ ,మున్న ,ఆపిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి నాది, పంట నాది మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ : కార్పొరేటర్ బన్నాల





చిలుకానగర్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ భూమి నాది, పంట నాది. మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ.పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనునిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట ప్రతిమను స్ఫూర్తిని ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, తెలంగాణ మడేల్అయ్యా రజక సొసైటీ ఉప్పల్ అధ్యక్షులు కొల్లూరి శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజు, సాయికిరణ్, రాకేష్, శ్రీను, శేఖర్, ప్రసాద్, ఎం.మల్లేష్, కనకయ్య, ఏ.మల్లేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం వీరనారి చిట్యాల ఐలమ్మ: కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతాపూర్, సెప్టెంబర్ 10( వాస్తవ తెలంగాణ ):మహిళ చైతన్యానికి ప్రతికగా నిలిచిన తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రామంతపూర్ దోబీ ఘాట్ చిన్న చెరువు వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె త్యాగాలను పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాంబినాటి కాలంలోనే తన హక్కుల సాధన కోసం న్యాయస్థానంలో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామ్య వాది వర్గాల ఆత్మగౌరవ ప్రతిక చిట్యాల మహిళలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎంఎల్ఏ చమకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు.





**ఉత్సహంగా పాల్గొన్నా మాజీ వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. మాజీ మంత్రి మేడ్చల్ మల్కాజిగిరి ఎంఎల్ఏ చమకూర మల్లరెడ్డి జన్మదిన వేడుకలు నాగారం మున్సిపాలిటీ, జిల్లా బిఆర్ఎస్ బంధు గణం మధ్య కోలాహలంగా, ఉత్సాహంగా జరిగాయి.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు మల్లారెడ్డికి పుట్టిన రోజు పురస్కరించుకొని శాలువా కప్పి, కేక్ కట్ చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లేకున్నా., మాస్ ఇమేజ్ ఉన్నా,ప్రజాబీమనా నాయకుడూ మల్లన్న అండ తో పార్టి కార్యక్రమ లలో ఉత్సాహంగా పాల్గొని ప్రజల తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తమని,తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ మాజీ వర్డ్ సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయినాథ్ గౌడ్,నాగారం మున్సిపాలిటీ, అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్**

**ఉప్పల్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో సాయి బాబా కాలనీ కాంగ్రెస్ నాయకుడు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించినట్లు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు బూత్కూరి రాజు గౌడ్ ,తుమల్ల దేవి రెడ్డి



,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బొంగు రమేష్ గౌడ్ ,బిక్కుమళ్ల అశోక్ గుప్తా ,ప్రమోద ,చింటు ,మోహన్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, మమత ,రమ్య తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని తెలంగాణ ప్రజలు మర్చిపోరు: బుర్ర మహేందర్ ముదిరాజ్





రామంతాపూర్, సెప్టెంబర్ 10 (వాస్తవ తెలంగాణ ): పోరాటయోతురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలంగాణ ప్రజలు మర్చిపోరని మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం రామంతపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాట కాలంలో ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఐలమ్మ పేద వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగంచేసి తన కుటుంబాన్ని కోల్పోయిందన్నారు. పెత్తందారీ వ్యవస్థను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని బీసీ లందరూ ఐక్యంగా నిలిచి హక్కులు సాధించుకోవాలని మహేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ ,నడిగొట్టి చంద్రం, పి .శంకర్, కె. లక్మం ఎస్. మల్లేష్ యాదవ్, గంట శంకర్, జి .సురేష్ .వి.సురేష్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# వీరనారి చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





ఉప్పల్, సెప్టెంబర్ 10( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈసీఎల్ చౌరస్తాలోని కాంస్య విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విస్నూర్ దేశ్ ముఖ్ ఆగడాలను ఎదురిస్తూ రైతాంగ సాయుధ పోరాటానికి నడుంబిగించిందన్నారు. రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ సాయుధ పోరాటం చేస్తూనే ఉద్యమకారులకు అన్నం పెట్టిన అమ్మగా ఉద్యమకారుల హృదయాల్లో నిలిచిందన్నారు. ఐలమ్మ చేసిన అప్పటి ఉద్యమమే మలి దశ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిందని అన్నారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వ పరంగా నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్న సీఎం కెసిఆర్ కి ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. భూమి కోసం,భుక్తి కోసం,దోపిడీ,పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు



ఉప్పల్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సోమవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో మల్కాజిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ



కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు,బిజెపి నాయకులు, ఉప్పల్ జర్నలిస్టులు పాల్గొన్నారు

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్థంతి







ఉప్పల్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ ):వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్థంతి కార్యక్రమం ఉప్పల్ రింగ్ రోడ్డు అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి, పెద్దాపురం భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి, జ్యోతి ఉపేందర్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతాలి అనే నినాదానికి చరమగీతం పాడుతూ దొరల గడీలలో గడ్డి, మొలిపించిన ఘన చరిత్ర వీరనారి చాకలి ఐలమ్మది అన్నారు. అన్నగారిన కులాలకు అండదండగా దొరల ఆగడాలకు, అరాచాలకు, ఎదురుండి నిలబడి, రోకలి బండ, కారంపొడి, కొడవళ్లతో మహోత్తమైన ఉద్యమాన్ని నడిపి దొరల వేల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర చాకలి ఐలమ్మదని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ సాయిధరైతంగా పోరాటంలో విరోచితమైన పోరాటం చేసి దేశ-ముఖలను కలగడ ఆడించిన చరిత్ర ఉన్నది. దున్నేవాడిదే భూమి అని ఆరోజు దేశముఖలను కడగడలాడించి ప్రజానీకానికి సంబంధించి పోరాటం చేయడం జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వచ్చే జయంతి లోగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, సట్టురవి, జిల్లా ఉపాధ్యక్షురాలు, సట్ల యాదమ్మ, జిల్లా నాయకులు, మామిడాల ఉమా,ఆర్ లక్ష్మీ, జిల్లా నాయకులు, సర్దార్ అశోక్, జ్యోతి వెంకటయ్య, ఏ సదయ్య, కె వెంకటేశ్వరరావు, పి బాలరాజు,ఏ అశోక్, నాంపల్లి ఈశ్వర్, ఆర్ వెంకటేష్, ఆర్ రాజు, అంబే శ్రీనివాస్,అంబే కృష్ణ, వీ రమేష్, పి నరసింహ, ఎం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆర్**

కాప్రా, సెప్టెంబర్ 10 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్



నియోజకవర్గం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నపూర్ణ ఎస్టేట్స్ అద్వర్యం లో కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా అమర్ కృష్ణ అద్వర్యం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి ,అంజి రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,ఏ .ఎస్ .రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ ,పెద్ది శ్రీనివాస్ అజీజ్ ,విట్టల్ నాయక్ ,లింగం ,భూపాల్ రెడ్డి ,సుంకు శ్రీకాంత్ రెడ్డి ,మల్ల రెడ్డి ,నర్సింహా రమాకాంత్ ,సంతోష్ ,సాయి చరణ్ ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గణపతి పూజలు.

**మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన గణపతికి ఘనంగా పూజలు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి :ఆంజనేయులు వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన పరిపాలన గణనాథుడికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు విశేష పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.సోమవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజు గౌడ్, ఏడి మైన్స్ ప్రవీణ్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీ నివాసరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జామలా నాయక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సిద్ధి వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్

హబ్సిగూడ, సెప్టెంబర్ 10( వాస్తవ తెలంగాణ ): హిందూ



జనజాగరణ సమితి, కాకతీయ నగర్ హబ్సిగూడ వారు నెలకొల్పిన శ్రీ సిద్ధి వినాయక మంటపం పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మగాని రఘుపతి గౌడ్, ఆహ్వానం మేరకు రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, వేములకొండ వెంకన్న గౌడ్, మాజీ



కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస చారి, మాజీ కౌన్సిలర్ బొమ్మగాని కైలాస్పతి గౌడ్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ సీనియర్ నాయకులు భాస్కర్, సురేష్, డెంటల్ శీను, రవి, లక్ష్మణ్, త దితరులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబాలకు అయిత పరంజ్యోతి సహాయం.

చేగుంట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్:మెదక్ జిల్లా, చేగుంట పట్టణనికి , చెందిన అయితపరంజ్యోతి , బాధిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, అందజేయడం జరిగింది.మాట ఇచ్చిన ప్రకారం ప్రముఖ సంఘ సేవకు డు అయిత పరంజ్యోతి, బాధిత కుటుంబాలకు చెరి, 50 కిలోల, చొప్పున బియ్యం అందజేశా-రు. చేగుంట గ్రామానికి చెందిన భయ్యా సత్యనారాయణ ,మరియు, మ్యాథరి రామచంద్రము ,మరణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 రూపాయల ,చొప్పున అందజేసిన పరంజ్యోతి ,మాట ఇచ్చిన ప్రకారం దశదినకర్మ కోసం 50 కిలోల ,చొప్పున బియ్యం ,నేడు అందజేశారు. ఈ కార్యక్రమంలో



,పరంజ్యోతి తో పాటు శివరాజ్, సోమ వెంకటి, సిద్ధిరాములు ,వంజరి, రవి ,కర్రి రఘుపతి, ఎర్ర యాదగిరి ,కట్ట శ్రీను ,తలారి నల్ల పోచయ్య ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి 125 ఆర్జీలను స్వీకరించిన కలెక్టర్ రాహుల్ రాజ్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి : ఆంజనేయులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్వయంగా ప్రజల నుంచి మొత్తం 125 దరఖాస్తులు రాగా... అందులో రైతు రుణమాఫీకి సంబంధించి 40 , ధరణికి సంబంధించి.-30, పింఛన్లకు సంబంధించిన -04, రెండు పడకల గదుల ఇండ్ల కొరకు 08, ఇతరత్రా 43 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా ఒక్కోదానిని పరిశీలించి సంబంధిత అధికారులకు వాటిని అక్కడే అందచేసి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రజావాణి సమస్యలను పరిష్కరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించాదని.ఆర్జీలు అందచేసిన వారు తిరిగి రెండోసారి రాకుండా సమస్యలను పరిష్కరించాల్సిందిగా తెలిపారు. దీంతో పాటు సమస్యల పరిష్కారానికి వీలులేనట్లయితే తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాల్సిన అవ-సరం ఉందని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,



శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : తెలంగాణ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మెదక్ గవర్నమెంట్ ఇన్చార్జి లక్ష్మీనరసయ్య అన్నారు. సంగారెడ్డి లోని బిజెపి పార్టీ నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఆన్లైన్లో మాత్రమే తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. లక్షవానికి సగం మందికి లక్ష నరవారికి సగం మందికి 2 లక్షల వారికి సగం మందికి రుణమాఫీ వేసి మిగతా రైతులను ఏం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ అంటే అందరికీ చేయాలని పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంలో విఫలమైందని ఆయన తెలిపారు. రుణమాఫీ రైతులు మర్చిపోవడానికి




హైడ్రాను తీసుకొచ్చి అందరినీ ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం చెప్పాలో అర్థం కావడం లేదని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి బిజెపి కార్యకర్తలు నాయకులు అందరు పాల్గొన్నారు.

# సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు

**అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది**




వాస్తవ తెలంగాణ న్యూస్:స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్:సెప్టెంబర్ 9 ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కే. శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె. రాములు పదవి బాధ్యత స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్నా, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందన్నా కేవలం యూనియన్ చేసిన పోరాటాలే అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియనేనని ఆయన అన్నారు. హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు,ప్రధాన కార్యదర్శి అశోక్ ప్రధాన కార్యదర్శిప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వాస్తవ తెలంగాణ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: కాళోజి110 వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి



కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ రాహుల్ రాజ్ . కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు.భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింప బడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజి నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు ఈ సమావేశంలో అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య , తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సెక్రెటరీ సంతోష్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10 ( వాస్తవ తెలంగాణ న్యూస్) :ప్రపంచ ఆత్మహత్య నివారణ దినం సందర్భంగా సూర్యాపేట లో గల పాలిటెక్నిక్ కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య - నివారణ పై అవగాహన సదస్సును మంగళ వారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులుషేక్. అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. “ఆత్మహత్యలు వద్దు - ఆత్మవిశ్వాసమే ముద్దు”. అని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని ,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన



కల్పించినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫౌండేషన్ సభ్యులు ఇక్బాల్,భాస్కర్ , జావిద్ ,ప్రసాద్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీ సీ వెల్ఫేర్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ కి శుభాకాంక్షలు వెలువ

కూకట్ పల్లి సెప్టెంబర్ 09 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ వెల్ఫేర్ చైర్మన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి నిరంజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,సంజీవరావు, రేష్మ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాటులో కష్టపడిన వారికి పదవులు తప్పకుండా వస్తాయ అని అన్నారు.



## కలాజి జయంతి వేడుకలు కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ప్రజా కవి కలోజి నారాయణరావు 11వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలోజి చిత్రపటానికి వీఆర్వో పద్మజ రాని పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ కళోజి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా ప్రకటించడం ఉన్నట్లు తెలిపారు తెలంగాణ ప్రాంతంలోని ఎంతోమంది కౌలుకు స్ఫూర్తినిచ్చిన కలోజి నారాయణరావు అని తెలంగాణ భాష పరిరక్షణ కృషి చేయడంతో పాటు తన కవితల్లో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయునిగా ది వర్ణించారు. భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మావతి భూషణ్ తో సన్మానించిన ప్రజాకవీ కాలోజీ నారాయణరావు



స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పరమేశం జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులుగా సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం - డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి సెప్టెంబర్ 09 ( వాస్తవ తెలంగాణ ) : తెలంగాణ రాష్ట్ర నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్ఎస్ యూఐ యూత్ కాంగ్రెస్ మరియు పీసీసీలో అనేక హోదాలలో పనిచేసి సుదీర్ఘ కాలంగా పార్టీకి విశేష సేవలు అందిస్తున్న యంగ్ డైనమిక్ లీడర్, ఎమ్మెల్సీ, శ్రీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ పట్ల అంకితభావం అచంచలమైన విశ్వాసంతో నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవంలో తనవంతు పాత్ర పోషించిన నాయకుడుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర 4వ టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైనందుకు అభినందనలు తెలియచేసారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరద బాధితుల కొరకు విరాళాల సేకరణ.



**సిఐటియు దుబ్బాక మండల కమిటీ.**

వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయం కోసం విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ గత 15 రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన ఖమ్మంతో పాటు ఇతర జిల్లాల్లో వేలాది కుటుంబాలు నిరాశ్రయులైనారని వాటితో పాటు పంట నష్టం తీవ్రంగా జరిగి ప్రజలు కోలుకోవాలని స్థితికి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలను ఆదుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.దుబ్బాక ప్రాంతంలోని వ్యాపారస్తులు శ్రేయోభిలాషులు తమ వంతు సహాయ సహకారాలు అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందించిన విరాళాలను వెంటనే రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాలు అందజేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ నాయకులు రాజు, మహేష్,అజయ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులు త్వరగా పూర్తిచేయాలి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 09 (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి డివిజన్ ప్రకాష్ నగర్ రోడ్డు, లో హెచ్ ఎల్ కాలనీ, వైష్ణవి నగర్, అమూల్య చౌరస్తా, సాయిబాబా నగర్ లలో కొత్త రోడ్లు డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల పనులను స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలసి పరిశీలించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలైనంత తొందరగా ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, ప్రభాకర్ , ఇంజినీరింగ్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ప్రజల నుండి 72 ఆర్జీలను స్వీకరించిన డిఆర్ఓ పద్మజ రాణి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన అవినీతులపై సత్వరమే స్పందించారు ఆయా శాఖల అధికారులు పిలిచి వెంటనే పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు. ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు కాబట్టి ఆర్జీలను తీసుకొని సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు ప్రభుత్వా నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పింఛన్లకు సంబంధించినవి భూములకు సంబంధించినవి ఆర్జీలు రాగా ఇండ్లకు సంబంధించినటువంటి ఆర్జీలను రేషన్ కార్డులు వంటి అర్జీలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## వరద ముంపుకు గురైన కాలనీలను పర్యటించిన మంత్రి దామోదర రాజనర్సింహ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: రాష్ట్ర మంత్రి వైద్య విద్యాశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి పట్టణంలో కురిసిన భారీ వర్షాల వల్ల రెవెన్యూ కాలనీ, శ్రీ చక్ర కాలనీలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి గారితో కలిసి పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీటితో మునిగిన ఇండ్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. వరద బాధితులతో మంత్రి మాట్లాడి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని సంగారెడ్డి పట్టణంలోని ఇవన్నీ కాలనీలో మూడు అడుగుల ఎత్తు వరకు నీరు చేరి అధిక వర్షాల వల్ల కాలనీలోని దాదాపు ఉండటంపై ఇళ్లలోకి నీరు చేరింది భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. చంద్రయ్య కుంటకు ఓపెన్ డ్రైన్ ను ఏర్పాటు చేస్తామని మంత్రి స్థానికులకు హామీ ఇచ్చారు. ఎర్రకుంట చెరువు నుంచి అవుట్ ఫ్లో తగ్గిపోయిందన్నారు కాలనీవాసులు అధర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. ఇరిగేషన్, మున్సిపాలిటీ శాఖ లు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాయనరసింహ ఆదేశించారు. ఎర్రకుంట చంద్రయ్య కుంట నీటి ప్రవాహాన్ని దిగకు వెళ్లకుండా కొంతమంది ఇల్లు కట్టుకోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని చెరువులు డ్రైనేజీలతో పాటు పెద్ద తూములు కూడా ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు రెవెన్యూ కాలానికి మూడు అడుగుల ఎత్తు వరకు నీరు చేరడం వలన అధిక వర్షాల వల్ల కాలనీలోని దాదాపు 13 ఇళ్లలోకి నీరు చేరిందని ప్రాథమికంగా అంచనాలు విషయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన పునరువతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి దామోదర్ రాజనరసింహ తెలిపారు చంద్రయ్య కుంట ఓపెన్ డ్రైనేజీ కావాలి ఏర్పాటు ఎర్రగుంట చెరువు నుంచి అవుట్ ఫ్లో తగ్గిపోద్దన్నారు కాలనీవాసులు అదిరిపోవద్దని తెలిపారు చెరువులో డ్రైనేజీలు పెద్ద తూములను ఏర్పాటు చేసి వరద సమస్యల త్వరలో పరిష్కరిస్తామన్నారు.

## సంగారెడ్డి లో రైతుల ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ఫార్మాసిటీని రద్దు చేయాలని కోరుతూ నేలకల్ మండలం డప్పురు గ్రామ రైతులు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. రైతుల ధర్నాకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ఫార్మాసిటీ రద్దు చేసే వరకు రైతుల పక్షాన అందువలన చేస్తామని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఏ విధంగా ఫార్మాసిటీని మా యొక్క భూములలో వేస్తారని వాళ్ళు ప్రశ్నించారు. మా భూములు ఏటి పరిస్థితుల్లోనూ ఫార్మాసిటీ వేయకూడదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఫార్మాసిటీ వేసిన ఆ యొక్క కంపెనీల యొక్క రసాయన పదార్థాలు వ్యర్థాలు ఎక్కడ నుంచి పోతాయని వారు తెలిపారు. ఎక్కడ పోయినా మళ్లీ ఈ యొక్క వ్యర్థాలను సింగూరు ప్రాజెక్ట్ అయినటువంటి కాలువలో కలుస్తాయని వారు తెలిపారు. నాలుగు ఐదు పట్టణాలకు త్రాగునీటి కోసం పోతున్నటువంటి మంజీరా నీళ్లలో జల కాలుష్యాలు వ్యర్థాలు కలిసి ప్రజలకు ప్రాణహాని కూడా కలుగుతుందని వారు తెలిపారు. వచ్చినటువంటి ప్రజలలో ఆడవారు



కూడా ఉన్నారు వారు మాట్లాడుతూ, మా యొక్క భూములలో పెట్టి పరిస్థితుల్లోనూ ఫార్మాసిటీలు వేయదు కంపెనీలు వేయద్దు వేసినచో మేము అక్కడే చనిపోతామని లేదంటే కలెక్టర్ ఆఫీస్ ముందు పురుగుల మందు తాగి చనిపోతామని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

## సంగారెడ్డిలో జర్నలిస్ట్ కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి



జిల్లా జనప్రియ హోటల్ నందు వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎందుకు ముఖ్య అతిథిగా స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ కుమార్ హాజరయ్యారు. అబ్దుల్ కరీం మాట్లాడుతూ మీడియా జర్నలిస్టులు అంటే నిత్య వర్కర్లని చెప్పుకోవచ్చు, ఇక్కడి నుంచి ఈ సాయంత్రం వరకు ఎక్కడ ఏ మూలన ఏమి జరిగినా తీసుకువచ్చే సమాచారాన్ని సేకరించి ప్రజలందరికీ తెలియజేయడమే జర్నలిస్టుల యొక్క పని అని ఆయన తెలిపారు. ప్రతి ఒక జర్నలిస్టు పొద్దున్నుంచి సాయంత్రం వరకు తిన్న తినకుండా వివిధ ప్రాంతాల్లో తిరిగి ఎక్కడ ఏ సమాచారం ఉన్న ప్రజల ముందు పెట్టి ప్రజలకు తెలియజేయడమే జర్నలిస్టు వృత్తి. ఇలాంటి అప్పుడు ఎక్కడ సరిహద్దులోనైనా బాంబులు వేసిన భయపడకుండా వెళ్లి ఆ బాంబుల యొక్క సమాచారాన్ని చేరవేయడంలో ముందుంటుందని మీడియా ఆయన తెలిపారు. ఈ యొక్క సమావేశానికి రాష్ట్ర ఇంచార్జి మహబూబ్, ఎస్ క్యూ టు నెంబర్ ఎల్ మమత, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని వద్ద అన్నదానం ప్రారంభించిన జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ వినాయక భక్త బృందం మండపం వద్ద జిల్లా ఎంపీపీ ఫోరం మాజీ అధ్యక్షులు శివంపేట్ మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ కుమారుడు కల్లూరి తనీష్ రావు జన్మదిన సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు సిద్ధి వినాయకుని వేద బ్రాహ్మణతములచే పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందిన అనంతరం ఆయన కొడుకు తనీష్ రావు పేరున. ఏర్పాటు చేసిన వంటకాలకు వేద బ్రాహ్మణులు ఉదయ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరి హరికృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం తూప్రాన్ బస్టాండ్ వద్ద గల బి ఆర్. అంబేద్కర్ వినాయకుని వద్ద నిర్వహిస్తున్న మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వినాయక భక్త బృందం హరికృష్ణ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ మహాన్నదాన కార్యక్రమంలో తూప్రాన్ ప్రజా ప్రతినిధులు, సుభాష్ చంద్రబోస్ సభ్యులు, వెంకట్ నారాయణ, వెంకటేష్, ఉపేందర్ ,గుమ్మడి జనార్ధన్ ,అశోక్ ,నారాయణ, మామిళ్ళ కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నందల శ్రీనివాస్, పల్లెర్ల రవి, కృష్ణారెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,నర్సింలు, ప్రవీణ్ ,సత్యలింగం, ఉప్పల నరసింహులు ,అశోక్ ,నారాయణ గుప్తా ,తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో ప్రజా కవి కాళోజి జయంతి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలుగు విభాగము మరియు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కాళోజి ప్రజాకవి అని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేసినటువంటి వ్యక్తి కలం ద్వారా అన్యాయాన్ని ఎదిరించడం సాధ్యమవుతుందని తెలంగాణ భాష యాసకు కొత్త నిర్వచనాన్ని ఇచ్చినటువంటి వ్యక్తి కాళోజి అని, తెలంగాణ యాసలో కవిత్వం రచించాడని తెలిపినాడు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం మహంతయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వాన్ని తన కల ముతో ఎదిరించిన మహాశక్తి కాళోజీ అని, తెలంగాణ భాషకు, యాసకు పట్టం కట్టిన ప్రజా కవి, మహాకవి కాలోజిని తెలిపినారు. ఈ




కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్, ఐ కి ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక,ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుమతి దేవి, డాక్టర్ జోష్న, డాక్టర్ సదయ కుమార్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్య, భవాని , బయోటెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, నరేష్, దేవేందర్, ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జర్నలిస్ట్ కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా జనప్రియ హెూటల్ నందు వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎందుకు ముఖ్య అతిథిగా స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ కుమార్ హాజరయ్యారు. అబ్దుల్ కరీం మాట్లాడుతూ మీడియా జర్నలిస్టులు అంటే నిత్య వర్కర్లని చెప్పుకోవచ్చు, ఇక్కడి నుంచి ఈ సాయంత్రం వరకు ఎక్కడ ఏ మూలన ఏమి జరిగినా తీసుకువచ్చే సమాచారాన్ని సేకరించి ప్రజలందరికీ తెలియజేయడమే జర్నలిస్టుల యొక్క పని అని ఆయన తెలిపారు. ప్రతి ఒక జర్నలిస్టు పొద్దున్నుంచి సాయంత్రం వరకు తిన్న తినకుండా వివిధ ప్రాంతాల్లో తిరిగి ఎక్కడ ఏ సమాచారం ఉన్న ప్రజల ముందు పెట్టి ప్రజలకు తెలియజేయడమే జర్నలిస్టు వృత్తి. ఇలాంటి అప్పుడు ఎక్కడ సరిహద్దులోనైనా బాంబులు వేసిన భయపడకుండా వెళ్లి ఆ బాంబుల యొక్క సమాచారాన్ని చేరవేయడంలో ముందుంటుందని మీడియా ఆయన తెలిపారు. ఈ యొక్క సమావేశానికి రాష్ట్ర ఇంచార్జి మహబూబ్, ఎస్ క్యూ టు



నెంబర్ ఎల్ మమత, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాదం మాచే నిర్వహించడం పూర్వజన్మ సుకృతంబీ కౌన్సిలర్ శ్వేతా పాండురంగ రెడ్డి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన గల గణేష్ యూత్ ఆధ్వర్యంలో 14 వ వార్డు కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణేశునికి కౌన్సిలర్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ అన్నదానం చేయడానికి మాకు అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం లో సుమారు 2500 మంది పాల్గొన్నారని తెలిపారు. కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# హత్యను చేదించిన పోలీసులు ఇద్దరినీ నిందితుల రిమాండ్ : జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

తూప్రాన్ వస్తావ్ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలొ గత వారం రోజులు గా బిక్షాటన చేస్తూ కడుపు నింపుకుంటున్న గుర్తు తెలియని వ్యక్తి ని ఈ నెల నాలుగో తేదీన రాత్రి బస్టాండులో పడుకొని ఉండగా అట్టి వ్యక్తిని దొంగగా భావించి మద్యం మత్తులో కొట్టి చంపిన యువకులు గోమరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పంది ముక్కుల మణికంఠ గౌడ్. గంగిరెడ్డి తిరుపతి రెడ్డి. లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు. గత నాలుగు రోజుల క్రితం అనుమానస్పదంగా కేసు నమోదు చేసిన పోలీసులు. సోమవారం నాడు సిసి ఫుటేజ్ ఆధారంగా గ్రామస్తుల సమాచారం మేరకు ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్టు తెలిపిన నిందితులపై కేస్ నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.. ఈ సమావేశంలో తూప్రా-



పాన్ డిఎస్పి సోమ వెంకటే్ రెడ్డి , సీఐ రంగా కృష్ణ , శివంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి , తూప్రాన్ ఎస్ఐ శివానందం తదితరులు పాల్గొన్నారు

# జీతం ఇవ్వాలంటూ పాఠశాల ముందు ప్రిన్సిపల్ నిరసన



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్ లోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి అక్షర ది ప్లానెట్ పాఠశాల ప్రిన్సిపల్ శాలినీ గోపికి గత మూడు నెలలుగా జీతం ఇవ్వకపోవడంతో తాను అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అని ఈ విషయంపై యాజమాన్యానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని ఏ ఒక్కరు స్పందించడం లేదని దీనితో తాను విసిగిపోయానని ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పాఠశాల ముందు ఆమె నిరసన వ్యక్తం చేశారు అక్షర ది ప్లానెట్ స్కూల్ ప్రిన్సిపాల్ గా మార్చిలో జాయిన్ అయ్యానని పాఠశాల పనులు తన పాఠశాలగా పనిచేశానని మూడు నెలలైనా జీతాలు ఇవ్వకపోవడంతో తనకు కుటుంబ పరిస్థితి బాగా లేనందున ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని యాజమాన్యం మూడు నెలల జీతం ఇవ్వకపోవడంతో ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎలాంటి సమాధానం రాకపోవడంతో స్పందించకపోవడంత పాఠశాలకు రావడం లేదన్నారు యాజమాన్యాన్ని ఫోన్ లోఎన్నిసార్లు సంపాదించిన స్పందించడం లేదని కనీసం ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని వాట్సాప్ లో మెసేజ్ పెట్టడంతో తనకు మూడు నెలలు జీతం ఇవ్వాలని కోరగా వారు నెలలో ఇస్తామని చెప్పారని వాట్సాప్ లో మెసేజ్లు పెట్టక కొంత కొంత డబ్బులు ఇచ్చారని ఇంకా నేల పది రోజుల గీతం రావాల్సి ఉందని చెప్పారు జీతం ఇస్తేనే పనిచేస్తానని కరాకండిగా చెప్పినట్లు ఆమె తెలిపారు ఫోన్ చేయగ అప్పుడప్పుడు కొన్ని డబ్బులు పంపించారని నాకు ఇంకా నెల 10 రోజుల జీతం కై పాఠశాల యాజమాన్యానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో వాట్సాప్ లో మెసేజ్లు పెట్టానని వారు చెప్పిన ఏ ఒక్క వాయిదా కు డబ్బులు ఇవ్వకపోవడంతో తను ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక పాఠశాల ముందు భర్తతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఈ విషయంపై పాఠశాల ఇన్చార్జి స్రవంతి ని వివరణ అడగగా ఆమెకు నేల పది రోజుల జీతం ఇచ్చేది వాస్తవమేనని పాఠశాల కు రావడం లేదని ఈ విషయంపై యాజమాన్యానికి చెప్పగా జీతం పంపిస్తామని చెప్పారని ఆమె చెప్పారు

# ఖైరతాబాద్ గణనాథుడిని దర్శించుకున్న నీలం మధు

పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:ఖైరతాబాద్ గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని పటాన్చెరు ఎన్. ఎం. ఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఖైరతాబాద్ లోని వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు.



# జీతాలు ఇవ్వడం లేదని ఎంఈఓ కు ఫిర్యాదు.

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గల అక్షర ది ప్లానెట్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత కొంతకాలంగా జీతాలు సరిగా ఇవ్వడం లేదని యాజమాన్యంతో మొరపెట్టుకున్న ఇవ్వకపోవడం తో పాఠశాల వద్ద కొంతసేపు నిరసన వ్యక్తం చేసిన ఫలితం రాకపోవడంతో మండల ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు తెలియజేశారు తూప్రాన్ ఎంఈఓ కార్యాలయంలో మా సాలరీలు మాకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎం ఈ ఓ. కార్యాలయంలో వినతి పత్రాన్ని మాజీ ప్రిన్సిపల్ శాలిని, ఉపాధ్యాయురాలు శ్రీవిద్య ,రజని ,కావ్య, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు



# వెల్లంకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు బహుకరణ



తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1,20,000 వేల విలువ గల ఐదు కంప్యూటర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట తరపున ఎడ్ల మహేందర్ రెడ్డి ఐదు కంప్యూటర్లను బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కంప్యూటర్ విద్య కూడా నేర్చుకోవాలని తెలిపారు.నేటి సమాజంలో కంప్యూటర్ విద్య అందరికి అవసరం అన్నారు. భవిష్యత్ కాలంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలియజేశారు.

# యూత్ గణపతి దగ్గర ప్రత్యేక పూజలు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో సాయి బాబా మందిరంలో సాయిరాం యూత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద విగ్రహ విగ్రహ ధాత చిప్పలపల్లి ఉపేందర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు,రైతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకున్నారు. నిత్యం ప్రత్యేకపూజలు జరిగేలా నిర్వాహకులు ఎప్పటికప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం వ్యవహారించాలని సూచించరు. ఈ కార్యక్రమంలో భక్తులు ముత్యాల రమేష్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల యాదగిరి,ముత్యాల శివ కుమార్,చిప్పలపల్లి పరశురాములు,నోముల శివ కుమార్, చిప్పలపల్లి సంతోష్ తదితర భక్తులు పాల్గొన్నారు.



# సదరం సమస్యలు పరిష్కరించాలని డి .ఆర్. డి. ఓ. కు వినతి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి భువనగిరిలియాదాద్రి భువనగిరి జిల్లా సదరం క్యాంపు లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణీకోట నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదరం నిరంతర ప్రక్రియ లో భాగంగా స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి చాలా మందికి సమాచారం (మెసేజ్) రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. అలాగే కాలం వ్యవధి పూర్తయిన బాధితులకు సదరం సర్టిఫికెట్ కొరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి సమాచారాన్ని ఇచ్చి, సర్టిఫికెట్ అందించాలని ఆయన కోరారు. బోయిన్ పల్లి ఆసుపత్రి నుంచి పొందిన సర్టిఫికెట్ లను జిల్లా ఆస్పత్రిలో డాక్టర్లు నిరాకరించడంతో, మానసిక వికలాంగులు , విభిన్న తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, డాక్టర్లు వైఖరిని మార్చుకోవాలని ఆయన అన్నారు. వినికిడి సమస్యలు ఉన్న వారికి ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను అనుమతించరాదని, కేవలం కోఠి, మరియు బోయిన్ పల్లి ఆసుపత్రుల ద్వారా పొందిన సర్టిఫికెట్లను మాత్రమే అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. సదరం క్యాంపు జరిగే జిల్లా ఆసుపత్రి వద్ద వికలాంగుల సౌకర్యార్థం



వీల్ చైర్, బేంచీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. డి. ఆర్. డి. ఓ కు వినతి పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్ అలీ, జిల్లా నాయకులు జాగిల్లాపురం అయిలయ్య, మచ్చ ఉపేందర్, అనంతుల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత ద్వారానే నైపుణ్యాల అభివృద్ధి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు జీవశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎల్ టెక్నాలజీ వారి సహకారముతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఇంటర్షిప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తెలిపినారు. ఆధునిక కాలంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేకుండా ఏ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించలేమని వ్యక్తి సమర్థతను సాంకేతిక పరిజ్ఞానము మరియు నైపుణ్యాలు పెంపొందిస్తాయని తెలిపినారు. ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ఆయా రంగాలకు సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు. అనంతరం ఆర్ఎస్ఎల్ టెక్నాలజీ అధినేత రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ విద్యార్థులకు స్టీఫండిస్తూ ఇంటర్షిప్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నదని, ఈ ఇంటర్షిప్ తర్వాత ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఆర్ఎస్ఎల్ టెక్నాలజీ అధినేత రాజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ సుమతీ దేవి, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను బీమా కొండంత అండ

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిబీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందినకార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు కొండంత భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొడ్డుపల్లి సాయి మృతి చెందగా పార్టీ నుంచి రూ. 2 లక్షల చెక్కును మృతుని తండ్రి బొడ్డుపల్లి నరసింహకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోనూరు ముత్తయ్య టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి నాయకులు ఆవెనగంటి యాదయ్య బొడ్డుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అబుదాబిలో జరిగే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేయండి



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్10( వాస్తవ తెలంగాణ న్యూస్) : ప్రపంచ ఆర్యవైశ్య మహా-సభ ఆధ్వర్యంలో ఈనెల 15న దుబాయ్ లోని అబుదాబిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ ను జయప్రదం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్ సమ్మిట్ మీడియా చైర్మన్, కోర్ కమిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, ప్రఖ్యాత చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ అన్నారు. అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మ కమైనది అనిఇందులో అంతర్జాతీయ వ్యాపార సదస్సుతోపాటు, మంత్రముగ్ధం చేసే సాంస్కృతిక కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలు, వార్తలేఖ ఆవిష్కరణ, యువజన కార్యక్రమాలు, ప్రతిష్టాత్మక అవార్డులు, స్టార్ట్ అప్ అవకాశాలు, పోటీ ప్రపంచంలో నూతన వ్యాపార అవకాశాల తోపాటు వివిధ ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారికి లక్కీ డ్రా లో విలువైన బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు ప్రపంచ నలుమూలల నుండి ప్రముఖులు, వీఐపీలు, వివిధ రంగాల్లో రాణిస్తున్న వ్యాపార ప్రతినిదులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎంతో అనుభవం గల శ్రేయాస్ మీడియా ద్వారా ఈ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అబుదాబిలో జరిగే ఈ గ్లోబల్ కన్వెన్షన్ కు అందరిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, మీరు సన్నధమయ్యేటప్పుడు విమాన టికెట్లు, వీసా, స్థానిక కరెన్సీ ,మెడికల్ కిట్టు, పాస్పోర్టు వాం యూనిఫారం, ప్రయాణ బీమా కాఫీ, వామ్ ఐడి కార్డు తో పాటు ప్రయాణ సామాగ్రితో సన్నద్ధం కావాలని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ సమ్మిట్ ను ఆర్యవైశు ్యలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

**45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్: కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదాన కార్యక్రమం**





సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 10 (వాస్తవ తెలంగాణ న్యూస్) : గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ 45 వ వార్డులో లో గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గండూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటీ పదవ వార్షికోత్సవం సందర్భంగా కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా నాలుగు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పి అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వార్డులో ఏడు చోట్ల జరుగుతున్న గణేష్ ఉత్సవాలలో ప్రతి రోజు ఉదయం పూజలు, హెూమం, అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణేష్ ఉత్సవాలలో అందరూ కలిసి మెలిసి ఎంతో సంతోషంగా వార్డు ప్రజలు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. వాటర్ ప్లాంట్ వద్ద 3000మంది భక్తులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నూకల వెంకటరెడ్డి, పిశిక వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, చెన్ను సుధాకర్ రెడ్డి, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, మీలా వంశి, వెంపటి శభరినాథ్, ముప్పారపు విద్యాసాగర్, తల్లాడ శేషగిరిరావు, తల్లాడ రామచంద్రయ్య, కొత్త శివ, బెజగం ఫణి, జూలకంటి నాగరాజు, యాదా కిరణ్, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్, మురారి శెట్టి జోగయ్య, సందీప్, భిక్షం, ఇస్మాయిల్, మహేష్, ఉపేందర్, పోకల శ్రీను, అనంతుల నవనీత, మేడిగ ఉమ, నల్లపాటి సునీత, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో హవీల్దార్ పరమవీర చక్ర అబ్దుల్ హమీద్ వర్ధంతి వేడుకలు




**నేటి యువత అబ్దుల్ హమీద్ ను ఆదర్శంగా తీసుకోవాలి ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా**

గూడూరు వాస్తవ తెలంగాణ:గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ఇన్సాఫ్, సీపీఐ ఆధ్వర్యంలో హవీల్దార్, పరమవీరచక్ర అబ్దుల్ హమీద్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్ నాయకులు హాజరయ్యారు. తొలుత కమాండర్ అబ్దుల్ హమీద్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ సమితి గౌరవాధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ 1965లో ఇండో పాక్ యుద్ధంలో పాకిస్తాన్ సైనికులపై వీరోచితంగా పోరాడి అమరుడయ్యారన్నారు. యువత హమీద్ ధైర్య సాహసాలను పుణికి పుచ్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ 1965 సెప్టెంబర్ 9వ తేదీన జమ్మూకాశ్మీర్ ప్రాంతంలోని ఖేమ్ కరణ్ రోడ్డు చీమా ప్రాంతంలో తక్కువ స్థాయిలో భారత సైనికులున్న విషయాన్ని తెలుసుకున్న పాకిస్తాన్ సైనికులు భారీగా యుద్ధ ట్యాంకర్లతో మోహరించారన్నారు. ఆ సమయంలో అబ్దుల్ హమీద్ ఎంతో ధైర్యంగా పోరాడి రెండు రోజుల వ్యవధిలోనే ఏడు యుద్ధ ట్యాంకర్లను పేల్చివేశాడన్నారు. పాకిస్తాన్ సైన్యాన్ని ముప్పుతిప్పలకు గురిచేశాడన్నారు. చివరికి పాకిస్తాన్ సైనికుల మెషిన్ గన్ల ధాటికి వీరోచితంగా పోరాడి అమరుడయ్యాడన్నారు. ఎంతోమంది ముస్లిం మైనారిటీలు దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించారన్నారు. కానీ నేడు దేశంలో మత మారణహెూమం పెచ్చుమీరిపోతోందన్నారు. ఈ తరం పాలకులు కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగించి అన్ని వర్గాల ప్రజలను సమాన దృష్టితో చూసినప్పుడే హవీల్దార్ అబ్దుల్ హమీద్ వంటి అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయన్నారు. ఆయన సేవలను గుర్తించి అత్యున్నత పురస్కారం పరమవీరచక్ర అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సీహెచ్. ప్రభాకర్, జీ. శశి కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, కె. నారాయణ, చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసిఆర్ ను కలిసిన మల్లారెడ్డి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం మర్యాధపూర్వకంగా కలిశారు. మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ నివాసానికి మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులతో తరలివెల్లి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ మల్లారెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి జన్మధిన శు భాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్ తుడుం గమేష్, కోఆప్షన్ నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాషా, సందీప్ గౌడ్, నాగరాజు, నవీన్ యాదవ్, నూతన్ కల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు కాలనీ గణపతి నిమర్జన ఉత్సవం

**- 70 వేలకు లడ్డూ సొంతం చేసుకున్న స్థానిక యువత నాయకుడు కుమార్ యాదవ్**



జిన్నారం మండలం కాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని న్యూ జర్నలిస్టు కాలనీలో మంగళవారం గణపతి నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని జర్నలిస్టులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆపై నిమజ్జన సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కాజిపల్లి గ్రామానికి చెందిన యువత నాయకుడు కుమార్ యాదవ్ లడ్డూ వేలంపాటలో 70 వేల తో గణపతి మహా లడ్డును సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా జర్నలిస్టు సభ్యులు కుమార్ యాదవ్ కు ఘనంగా సన్మానించి లడ్డును బహుకరించారు. లడ్డు వేలంపాటలో గెలుచుకోవడం పై యువ నాయకులు కుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు ప్రతినిధులు భక్తిశ్రద్ధలతో స్థానిక చెరువులో మహాగణపతి నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా పూర్తి చేశా-రు. కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, కాజిపల్లి మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, జర్నలిస్టు ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తెలంగాణ సా-యుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. చాకలి (చిట్యాల) ఐలమ్మ అని తూప్రాన్ రాజక సంఘం పెద్దలు కొని యాడారు . మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో సంఘం పెద్దలు, యువకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం రజక సంఘం పెద్దలు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.కొంగు ను నడుముకు చుట్టి, కొడవలి చేత పట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని దైర్యం గా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు , పెద్దలు, సంఘం నాయకులు యువకులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థి కి భాసట



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మండల కేంద్రం మనోహరబాద్ కు చెందిన నిరుపేదరాలు తాడేపు శోభ కూతురు రమ్య ఇంటర్ మీడియట్ చదువుతుండగా ఆమె చదువుకు బాసటగా నిలిచారు.బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్. కుటుంబ ఆర్థిక స్థితి వలన విద్యార్థిని చదువు ఆగిపోకూడదని స్థానిక బీజేపీ శ్రేణుల ద్వారా తన దృష్టికి రాగ వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద 2 వేల రూపాయలు విద్యార్థినికి అందచేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థిని డిగ్రీ చదువు పూర్తి వరకు సంవత్సరానికి 5వేల రూపాయలు అందచేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.పేద విద్యార్థిని విద్యార్థుల చదువు కోసం తన వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, ప్రవీణ్, అనిల్, గణేష్ పాల్గొన్నారు.

# నైజాం గుండెల్లో గునపం దింపిన వీరనారి చాకలి ఐలమ్మ.



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి రవికుమార్:ఆనాడు నైజాం గుండెల్లో గునపంపిన వీరనానికి శాఖల ఐలమ్మ అని చాకలి ప్రభాకర్ అన్నారు తెలంగాణ సాయుధ పోవట విరణాలు శాఖల ఐలమ్మ 309 వ వర్ధంతిని పురస్కరించుకుని పుల్కల్ పట్టణ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకలి విముక్తి కోసం నైజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులతో కలిసి బంధుక్ ధరించి నైజాం నవాబు సైన్యంతో సాయుధ పోరాటమ్ చేశారు చాకలి ఐలమ్మ అలాంటి వీరనారి యొక్క వర్ధంతి జరుపుకోవడం ఎంతో శుభసూచకమని అన్నారు ఈ తరం వారు చాకలి ఐలమ్మ ఆదర్శంగా తీసుకొని మహిళలు తమ హక్కులకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఈ కార్యక్రమంలో చాకలి ప్రభాకర్ చాకలి శ్రీశైలం మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి. కరుణాకర్ చాకలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# జూపల్లి నరేష్ ఆద్వర్యం లో చాకలి ఐలమ్మ వర్ధంతి.

**ముఖ్య అతిథిగా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి.**



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో బిజెపి ఆధ్వర్యంలో జూపల్లి నరేష్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చేసిన పోరాటము భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువ చాటి చెప్పినా వీరవనిత చాకలి ఐలమ్మ నిజాం నవాబు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.కౌలు భూమిలో తాను పండించిన పంటను దేశ్ముఖ రేపాక రామచంద్ర రెడ్డి తన అనుచరులతో పండించిన పంటను తరలించుకోవడానికి ప్రయత్నించగా వారినీ తరిమికొట్టారు. ఇదే సాయిదా రైతంగా పోరాటానికి నాంది పలికింది బాంచన్ కాల్ మొక్కుతా అనే బతుకులకు విముక్తి కలిగింది .ఐలమ్మ తన జీవితం త్యాగం చేశారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చేసిన త్యాగ పోరాటాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి నాగారం మున్సిపల్ అధ్యక్షులు వేణుగోపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి బైరెడ్డి మల్లారెడ్డి రవీందర్ రెడ్డి పోతంశెట్టి వెంకటేశ్వరరావు మామిడి జంగారెడ్డి కర్ర వెంకటేశ్వరరావు సురేందర్ రెడ్డి రాకేష్ చారి వెంకట చారి జలీల్ మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794